## డాక్టర్ల నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి

కుటుంబసభ్యులు, బంధువుల ఆరోపణ

3





# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం। 19। ఆగస్టు। 2025 । పేజీలు 6






## కందకుర్తి పుష్కర ఘాట్ల పరిశీలన

6

# 1200 ఎకరాల్లో పంట మునక

### ఆందోళనలో అన్నదాతలు

నాగిరెడ్డిపేట్,ఆగష్టు18(ప్రజాజ్యోతి): గత వారం రోజులుగా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు వరద నీరు మంజీరా నదిలో ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మండలంలో వందల ఎకరాల్లో ఉన్న వరి పంట పొలాలు నీట మునిగిపోయాయి.

(మిగితా 6లో)





## జలదిగ్బంధంలో శివాలయం

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామ శివారులోని మంజీరా తీరా ప్రాంతంలో ఉన్న శివాలయం నీట మునిగింది.సింగూర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయడంతో మంజీరాలోకి వరద ఉధృతి పెరగడంతో నది ఒడ్డున్న ఉన్న శివాలయం పూర్తిగా నీట మునిగింది.దింతో శ్రావణ సోమవారం రోజు పూజలు చేసుకొనే వీలు లేకుండా పోయిందని గ్రామస్తులు తెలిపారు.

నాగిరెడ్డిపేట్,ఆగష్టు18(ప్రజాజ్యోతి):


## కవితల పోటీలో విద్యార్థిని ప్రతిభ

6




# ఉభయ శివలింగాలకు పల్లకీ సేవ



రామారెడ్డి ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) రామరెడ్డి మండల పరిధిలో గల గొల్లపల్లి లోని శివాలయము అత్యంత ప్రావీణ్యమైన ప్రసిద్ధి చెందిన కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ రాజరాజేశ్వర స్వామి గుడి ప్రత్యేకత ఉభయ శివలింగాలు కాశీ విశ్వేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామి వెలిశారు.ఎంతో విశేషం ఈ శివలింగాలను భక్తుల కోరిన కోరికలు తీర్చే కాశి విశ్వేశ్వర స్వామి శ్రీ రాజరాజేశ్వర స్వామికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని కొలుస్తారు.గ్రామములో చాలా పవిత్రమైన గుడి ఈ యొక్క ఆలయంలో స్వామి కి పూజలు అభిషేకాలు చేసి శివాలయం టెంపుల్ నుండి హనుమాన్ టెంపుల్ వద్దకు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా శివుని పల్లకిలో ఊరేగింపు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ వీడీసీ, భజన భక్తుల ఆధ్వర్యంలో విడిసి అధ్యక్షులు పెద్ద మల్లేష్ యాదవ్, కోశాధికారి మరి ప్రభాకర్, రెడ్డి బీరయ్య, జై రాజేశ్వర్, శ్రావణ్, విడిసి సభ్యులు,భజన భక్తులు మరి అంజయ్య, రెడ్డి మల్లేష్, పెద్ద నరసయ్య, పెద్ద నరసింహులు, లింగం, రాజనర్సు, భజన భక్తులు,గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొని స్వామివారి పల్లకి సేవను విజయవంతం చేయడం జరిగింది.



## సమస్యల పరిష్కారానికి కిసాన్ సంఘ్ కృషి

**రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షులు నాగేష్**

నాగిరెడ్డిపేట్,ఆగష్టు18(ప్రజాజ్యోతి): రైతు సమస్యల పరిస్కారంలో కిసాన్ సంఘ్ ముందుటుందని రాష్ట్ర భారతీయ కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షులు నాగేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రామాలయంలో నిర్వహించిన భారతీయ కిసాన్ సంఘ్ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంఘ్ ఏ పార్టీ సంబంధం లేదని రైతు సమస్యల పరిష్కారం కృషి చేస్తోందన్నారు.రైతు సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు కార్యాచరణ రూపొందించుకొని పోరాడాలని రైతులు సంఘంగా సంఘటితమై ఐకమత్యంగా రైతుల సమస్యలపై పోరాడాలని అందుకోసమై అన్ని గ్రామాలలో రైతు సంఘాలు పెట్టుకోవాలని సంఘం ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని సూచించారు. రైతులు పండించిన పంటకు లాభసాటి ధర సాధించేలా ప్రతి యొక్క రైతు ముందుకు కదలాలని అన్నారు.రైతుల యొక్క సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి యొక్క సంఘ సభ్యుడు భాగస్వామ్యం కావాలని,గ్రామాల్లో పరిస్కారం కానీ సమస్యలను జిల్లా స్థాయి వరకు చేరవేయాలని,జిల్లా స్థాయిలో పరిస్కారం కాకుంటే రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబీర్ ఆనంద్ రావు,రాష్ట్ర కోశాధికారి మాణిక్యరెడ్డి,కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పైడి విఠల్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ల శంకర్ రావు,నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షులు కాంత్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి విష్ణు రావు,వివిధ గ్రామాల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## లాభాన సమాజ్ సంస్కృతికి అద్దం పట్టిన శ్రీవారి ఉత్సవాలు

గాంధారి, ఆగస్టు 18(ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని లాబానా తండాల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవాలు రెండవ రోజు కూడా అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పండుగ వాతావరణంలో నేరల్ తాండ, నాగ్లూర్ తాండ, దుబ్బా తాండ, చేద్మల్ తాండ, బీర్మల్ తాండ, గొల్లడి తాండ, తిప్పరం తాండ, గుర్జల్ తాండ, కాయితీ తాండ, కొండాపూర్ తాండ, సిద్దాపూర్ తాండతో పాటు ఇతర లాబానా తండాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ పవిత్రమైన పండుగ సందర్భంగా, లాబానా సమాజ్ నాయకులు మాట్లాడుతూ.. భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందేందుకు పగలంతా ఉపవాసం ఉంటారని తెలిపారు. సాయంత్రం అందరినీ ఆహ్వానించి, దేవుడికి భజనలు, హారతి పాటలు పాడారు.అనంతరం వచ్చిన భక్తులకు హారతి ఇచ్చారు.ఈ వేడుకల్లో భాగంగా ప్రత్యేకంగా నెయ్యితో చేసిన 'మాల్ పూయా' అనే తీపి వంటకాన్ని అగ్నిహెూమం ద్వారా దేవుడికి నైవేద్యంగా సమర్పించారు. ఆ తర్వాత బంధుమిత్రులను, చుట్టాలను ఆహ్వానించి అన్నదానం చేశారు. ఈ ఉత్సవాలు లాబానా సమాజ్ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించడమే కాకుండా, ప్రజలలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించాయి. భక్తులు ఉత్సాహంగా, భక్తితో పాల్గొనడం పండుగ శోభను మరింత పెంచిందని తెలిపారు.



సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.
సదాశివనగర్ ఆగష్టు18 (ప్రజాజ్యోతి)



## బహుజన ముద్దు బిడ్డ సర్వాయి పాపన్న

**-ఎస్సై భార్గవ్ గౌడ్**

నాగిరెడ్డిపేట్,ఆగష్టు18(ప్రజాజ్యోతి): గోల్కొండ కోటపై జెండా ఎగరేసిన బహుజనుల ముద్దుబిడ్డ సర్వాయి పాపన్నసేవలు మరువలేనివని నాగిరెడ్డిపేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ అన్నారు.సోమవారం నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రేణుక మాత ఆలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి వేడుకల్లో అయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా సర్దార్ సర్వాయి పాపన్నచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.బహుజన ధీరత్వానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని దారబోసిన మహాయోధుడు పాపన్న అని,సర్దార్ సర్వాయి పాపన్న బాటలో నడుచుకోవాలని గౌడ సంఘ మండల అధ్యక్షుడు యాదగిరి గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ లు అన్నారు.అనంతరం ఎస్సై భార్గవ్ గౌడ్ ను గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మురళి గౌడ్,శ్రీనివాస్ గౌడ్,సంతోష్ గౌడ్,వంశీకృష్ణ గౌడ్,రామాగౌడ్,బాలాగౌడ్,సురేందర్ గౌడ్,శ్రీరామ్ గౌడ్,సాయాగౌడ్, యాదాగౌడ్, మాణిక్యం గౌడ్,గోపాల్ గౌడ్,మహేందర్ గౌడ్,మచ్చేందర్ గౌడ్,గోపాల్ గౌడ్,హన్మాండ్లు గౌడ్,లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితికి డీజేలకు అనుమతి లేదు

**ఎస్సై బొజ్జ మహేష్**

ఎల్లారెడ్డి ఆగస్టు 18(ప్రజా జ్యోతి) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గణేష్ నవరాత్రి ఉత్సవాలకు డీజేలకు అనుమతి లేదని ఎస్సై బొజ్జ మహేష్ సూచించారు. సోమవారం పోలీస్ స్టేషన్లో డీజే నిర్వాకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు డీజేలకు అనుమతి లేదని నవరాత్రి వేడుకల సందర్భంగా మండపాల్లో గాని, నిమజ్జనం రోజున గానీ డీజేలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా డీజే ఉపయోగిస్తే,డీజే వారితో పాటుగా మండపాల నిర్వహకులపై కేసులు నమోదు చేస్తామన్నారు. గణేష్ మండలి వద్ద చిన్న బాక్సులను ఏర్పాటు చేసుకోవాలని ఉదయం 6 గంటలకు, సాయంత్రం 10 గంటల వరకు మాత్రమే సౌండ్ పెట్టుకోవాలని సూచించారు. నిబంధనలకు ఉల్లంఘించి పబ్లిక్ న్యూసెన్స్ సోషల్ మీడియా, 100 డయల్ ద్వారా ఫిర్యాదులు వస్తే నిర్వాహకులపై కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఇప్పటికే మండలంలోని ఇప్పటికే గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.వివిధ శాఖల అధికారులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, గణేష్ మండపాల నిర్వహకులతో ఆయన సమావేశం ఏర్పాటు చేసి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై దిశ నిర్దేశం చేశామన్నారు. అనంతరం డీజే నిర్వాహకులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేయడం జరిగిందని ఎస్ఐ బొజ్జ తెలిపారు.






## సమానత్వం కోసం కృషి చేసిన పాపన్న

ఎల్లారెడ్డి ఆగస్టు- 18(ప్రజా జ్యోతి) బడుగు బల హీన వర్గాల ప్రజలను వీధించిన వారిపై పోరాటం చేసిన బహుజన ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న అని ఎల్లారెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని తెలంగాణ తల్లి ప్రాంగణం వద్ద సర్దార్ పాపన్న జయంతి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య కల్లు గీత కుటుంబంలో జన్మించి నాటి మొఘల్ చక్రవర్తుల వెన్నులో వణుకు పుట్టించిన అసామాన్యుడు మన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆనాటి మొఘల్ చక్రవర్తుల నిరంకుశ పాలనను, స్థానిక జమిందారులు, జాగీర్ దారులు, దేశ్ ముఖ్‌లు, భూస్వా ముల దోపిడీని, దౌర్జన్యాలను ఎదిరించాడన్నారు. ఒక్కనితో ప్రారంభమైన సర్దార్ పాపన్న పోరాటం సబ్బండ కులాల పీడిత ప్రజలను సమీ కరించుకొని సైన్యాన్ని ఏర్పాటు చేసుకుని.. గెరిల్లా పోరా టాలు చేస్తూ తన స్వస్థలం ఖిలాషాపూర్ రాజధానిగా పాలన సాగించాడన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ఉషా గౌడ్, బాలకిషన్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, రఘువీర్ గౌడ్, జగన్ గౌడ్, రాజ గౌడ్, గౌడ సంఘం కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు



సదాశివనగర్ ఆగస్టు 18 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలం ఉత్తునూరు గ్రామంలోని ఐదవ వార్డులో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. విద్యుత్ వృధాను అరికట్టాలని ప్రభుత్వం చెప్తున్న సక్రమంగా అమలు కావడం లేదు. దీంతో బిల్లుల భారం ఎక్కువవుతుంది. గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది పర్యవేక్షణలోపంతో వారి నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపిస్తున్నాయి. గ్రామంలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలను ఆర్పేది ఎవరి బాధ్యత అని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. విద్యుత్ ను ఆదా చేయవలసిన సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో గ్రామపంచాయతీకి వేలల్లో బిల్లులు వస్తున్నాయి. వీది దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది, కార్యదర్శి పట్టించుకోవడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. ఈ భారం అంతా ప్రజల మీద పడుతుందని ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## వర్షానికి కూలిన నివాసపు పూరిగుడిసె

నాగిరెడ్డిపేట్,ఆగష్టు18(ప్రజాజ్యోతి): భారీ వర్షాలు కురుస్తుండడంతో నాగిరెడ్డిపేట్ మండలంలోని మెట్లకుంట తాండ గ్రామంలో నివాసపు పూరిగుడిసె కూలింది.తాటి చెట్టు తండా గ్రామానికి చెందిన ఆంగోత్ సునీతకు చెందిన పూరిగుడిసె సోమవారం ఉదయం కూలిపోయింది.ఈ ఇంట్లో తన కుమారుడితో కలిసి ఉంటుందని,ఈమెకు ఎలాంటి వ్యవసాయ భూమి లేదని,కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుందని ఇల్లు కూలిపోవడంతో తల దాచుకునేందుకు తావులేక రోడ్డున పడ్డదని,ఇల్లు కూలిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ఎటువంటి నష్టం జరగలేదని గ్రామస్థులు పేర్కొన్నారు.తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు సునీత కోరారు.

## డ్రోన్ టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన




ఎల్లారెడ్డి ఆగస్టు- 18(ప్రజా జ్యోతి) డ్రోన్ టెక్నాలజీ, కృత్రిమ మేధ అంశాల సోమవారం ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు కళాశాల టీఎస్‌కేసి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లూ రిబ్బన్ ఓవర్సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెంట్స్ ప్రతినిధులు పాల్గొని డ్రోన్ నమూనాను, సంబంధిత వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా బ్లూ రిబ్బన్ సంస్థ డైరెక్టర్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీలో కృత్రిమ మేధకు ముఖ్యపాత్ర ఉంటుందని దాని ఆధారంగా వ్యవసాయ రంగంలో పనులు సులువు చేసుకోవచ్చున్నారు.డ్రోన్ల వినియోగంతో ఎన్నో పనులు వేగంగా చేసుకోవచ్చుఅని ఎల్లారెడ్డి ప్రాంత విద్యార్థులు ఈ రంగంలో స్వల్పకాలిక శిక్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవడం ద్వారా అపారమైన ఉపాధి అవకాశాలు పొందవచ్చని, విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవడం పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. కార్యక్రమంలో టిఎస్కేసి సమన్వయకర్త జంగం శివకుమార్, మెంటార్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చంద్రకాంత్, ఐక్యూ ఏసి సమన్వయకర్త డాక్టర్ వి. శంకరయ్య, అధ్యాపకులు అమరేశం ప్రభాకర్ రావు, డాక్టర్ అరుణ్ కుమార్, నాగానిక, డాక్టర్ గంగారెడ్డి, డాక్టర్ సిద్దు రాజు, చంద్రకాంత్, శశి కుమార్, డాక్టర్ గోదావరి, కృష్ణ ప్రసాద్, సంతోష్, స్వప్న, సురేశ్ రెడ్డి, మహమూద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీవారి వేడుకలకు ఎస్. ఐ ఆంజనేయులు

గాంధారి, ఆగష్టు 18 (ప్రజాజ్యోతి) గాంధారి మండలంలోని గుర్జల్ తాండలో శ్రీవారి వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకలకు స్థానిక ఎస్.ఐ. ఆంజనేయులు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ గారు, సమాజ పెద్దలు కలిసి ఎస్.ఐ. ఆంజనేయులు గారిని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన పూజా కార్యక్రమంలో పాలుపంచుకుని, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా, ఆయన అందరితో కలిసి సహపంక్తి భోజనం చేసి, ప్రజలతో సఖ్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఉదల్ సింగ్, తాండ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు



# సివిల్ సప్లై కమిషనర్ ను కలిసి ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి ఆగస్టు- 18(ప్రజా జ్యోతి) అర్హులందరికీ రేషన్ కార్డులను మంజూరు చేయాలని కోరుతూ సోమవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు రాష్ట్ర సివిల్ సప్లై శాఖ కమిషనర్ చౌహాన్ ని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో గత పదేళ్లలో ఒక్కరి కుడా కొత్త రేషన్ కార్డులు జారీ కాలేదు అనే విషయాన్ని కమిషనర్ కి వివరించారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డుల జారీ ప్రారంభమైనందుకు, అలాగే ఉన్న కార్డులపై సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నందుకు ఎల్లారెడ్డి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలో మిగిలి ఉన్న అర్హులైన కుటుంబాలకు త్వరితగతిన కొత్త రేషన్ కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు..కమిషనర్ చౌహాన్ సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో మిగిలిన అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# విద్యలో ప్రాథమిక దశ పునాది లాంటిది

### ఎంఈఓ రాజులు



ఎల్లారెడ్డి ఆగస్టు- 18(ప్రజా జ్యోతి) విద్యలో ప్రాథమిక దశ పునాది లాంటిదని ఎంఈఓ రాజులు పేర్కొన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక బాలిక పాఠశాలలో నిర్వహించిన బోధన అభ్యాసన సామగ్రి ప్రదర్శనలో టీఎల్ఎం మేళా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక దశలో విద్యార్థులు సాధించాల్సిన సామర్థ్యాలు సాధించినపుడే మెరుగైన విద్య సహకారం అందుతుందన్నారు. 60శాతం పైగా చిన్నారులు చదువలేని, రాయలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. దీన్ని అధిగమించేందుకే విద్యాశాఖ 'తొలిమెట్టు' అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు తయారు చేసిన తెలుగు ఆంగ్లం గణితం పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులలో తయారుచేసిన బోధన అభ్యసన సామగ్రిని పరిశీలించి అభినందించారు. పాఠశాలలో కూడా దీని యొక్క ఉపయోగాన్ని విద్యార్థులకు అనుసంధానం చేస్తూ టీఎల్ఎం ద్వారా బోధన చేస్తే విద్యార్థులు గుర్తు పెట్టుకుని అభ్యసన ఫలితాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు, లింగమూర్తి, యాదయ్య, గెజిటెడ్ ఉపాధ్యాయులు విగ్నేశ్వర్ రెడ్డి, సత్యనారాయణ, శివ నరసింహారావు, ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

# డాక్టర్ల నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి

### కుటుంబసభ్యులు, బంధువుల ఆరోపణ



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 18.(ప్రజాజ్యోతి) ఒక ప్రైవేటు ఆస్పత్రి డాక్టర్లు సరైన సమయంలో వైద్యసేవలు అందించకపోవడంతోనే వ్యక్తి మృతిచెందాడని కుటుంబీకులు, బంధువులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేవునిపల్లి కి చెందిన ఎల్లయ్య (55) అనారోగ్యం బారిన పడ్డాడన్నారు. చికిత్స నిమిత్తం ఒక ప్రైవేటు ఆసుపత్రికి తాము తీసుకొచ్చారన్నారు. డబ్బులు కట్టకపోవడంతో డాక్టర్లు ట్రీట్మెంట్ చేయలేదని ఆరోపించారు. డబ్బులు తెచ్చేందుకు ఆయన కుమారుడు వెళ్లారన్నారు. అప్పటికే వైద్య చికిత్స అందజేయకుండా రోగిని గవర్నమెంట్ హాస్పిటల్ కి రిఫర్ చేశారన్నారు. దీంతో మృతుడి బంధువులు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారన్నారు. మార్గమధ్యంలోనే అతను చనిపోయాడన్నారు. డాక్టర్లు వైద్యసేవలు అందించడంలో ఆలస్యం వల్లే ఎల్లయ్య చనిపోయాడని మృతుడి కొడుకు సాయిలు ఆరోపించారు. ఆసుపత్రి యాజమాన్యంపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




# రేవంత్ రెడ్డి పరిపాలన పూర్తిగా విఫలం

### మాజీ ఎమ్మెల్యే బాజి రెడ్డి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 18. బాన్సువాడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బాజీ రెడ్డి గోవర్ధన్ విలేఖరుల సమావేశం నిర్వహించరు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా విఫలం అయిందన్నరు. బీసీల రిజర్వేషన్ పై డిల్లీ లో డ్రామా ఆడిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో రాబోయే రోజుల్లో మళ్ళీ బీఆర్ఎస్ అధికారం లో రావడ ఖాయం అని జోస్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ జుబేర్,నాయకులు బోడ రాంచందర్, మోచి గణేష్, రమేష్ యాదవ్, సాయిబాబా, గాండ్ల కృష్ణ, నర్సింలు, సాయిలు, అనిల్, లక్ష్మణ్, జావీద్, మధు, తదితరులు పాల్గొన్నారు.



## సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

సిరికొండ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) కొండాపూర్ గ్రామంలో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న 375 జయంతిని గౌడ సంఘం అధ్యక్షుడు కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిషోర్ గౌడ్ మాట్లాడుతూ.. సమాజానికి చేసిన సేవలను కొనియాడుతూ జ్ఞాపకం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు కిషోర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కార్యదర్శి రాజా గౌడ్, సంగం యువజన విభాగం గౌరవాధ్యక్షుడు గణేష్ గౌడ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, సందీప్ గౌడ్, శేఖర్ గౌడ్, రాజేష్ గౌడ్, సంజయ్ గౌడ్, నల్ల బుచ్చన్న, శ్రీధర్, జగన్, కళ్యాణ్ గౌడ్, ఎదురుగట్ల రామస్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## 23న హైదరాబాద్ లో మహాధర్నా



బాల్కొండ ఆగస్టు 18 ప్రజా జ్యోతి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్క జనార్దన్ సోమవారం తెలిపారు. భీమ్ గల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని విమర్శించారు. మేనిఫెస్టోలో పొందుపరచిన ఎన్నికల హామీలను అమలు పరచడం లేదని నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల, పెన్షనర్ల వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఆయన పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్‌యం పోస్టులను మంజూరు చేయాలని, డి.ఎడ్, బి.ఎడ్ అర్హతలున్న ప్రతి యస్‌జిటికి పియస్‌హెచ్‌యం ప్రమోషన్‌కు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పండిట్, పిఈటిల అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జీఓ 2,3,9,10 లను రద్దు చేసి జీఓ 11,12 ల ప్రకారం పదోన్నతులు కల్పించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని ఆయన కోరారు.



## పాపన్న జయంతి వేడుకలు

కమ్మర్ పల్లి ఆగస్టు18, ( ప్రజా జ్యోతి) కమ్మర్పల్లి మండలంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ లో వీర బలిదాన యోధుడు సర్వాయి పాపన్న 375వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పాపన్న చిత్ర పాఠం కు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యక్షులు సుభాష్ గౌడ్ మాట్లాడుతూ, "సర్వాయి పాపన్న గౌడుల గర్వకారణుడు మాత్రమే కాకుండా, సమాజంలోని పేదల కోసం, అణగారిన వర్గాల కోసం పోరాడిన మహానాయకుడు అని పేర్కొన్నారు. "ఆయన పాలనలో సమానత్వం, న్యాయం, ధర్మం ప్రధాన స్థానంలో ఉండేవి. ఇలాంటి మహానాయకుల జయంతులను ఘనంగా జరుపుకోవడం ద్వారా యువతకు చరిత్ర తెలిసి, స్ఫూర్తి పొందుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు దూలూరు కిషన్, సత్యపాల్ గౌడ్,భరత్ గౌడ్,నవీన్ గౌడ్,గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# ఉర్దూ స్కూల్‌లో సౌకర్యాలు కొరత



ఇందల్వాయి, మండల ప్రజాజ్యోతి

ఇందల్వాయి మండలం తిర్మన్ పల్లి గ్రామంలో ప్రాథమికోన్నత ఉర్దూ మీడియం పాఠశాలలో సుమారు 50 మంది వరకు విద్యార్థులు చదువుతున్నారు. విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేవు. వంటశాల లోనూ సదుపాయలు కల్పించలేదు. యాభై మంది విద్యార్థులు ఉంటే వారికి చదువు చెప్పే ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఒకరోజు ఒకరే వస్తున్నారు. ఇద్దరు లీవ్ లు పెడుతున్నారు. పక్కనే మండల విద్యా శాఖ కార్యాలయం ఉన్నా పట్టించుకునే నాధుడే లేరని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల మరమ్మతులు పనులను కాంట్రాక్టర్ ఆపేశాడు. ప్రశ్నిస్తే త్వరలోనే పనులు పూర్తి చేస్తానంటూ చెబుతున్నాడే తప్ప ఆ దిశగా అడుగులు పడటం లేదు. ఇకనైనా అధికారులు స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నా... విద్యశాఖ అధికార యంత్రాంగం గాని ఉపాధ్యాయులు కానీ పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు. వంటగది ఉన్న వంట చేయడానికి సౌకర్యంగా లేకపోవడంతో ఇంటిదగ్గర వంట చేసుకుని పిల్లలకు తీసుకురావడం జరుగుతుందని పాఠశాలలో పనిచేస్తున్న ఆయా తెలిపారు. సమయపాలన పాటించని ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల పైన కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





## బేస్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలలో నిజామాబాద్ మహిళల జట్టు ప్రథమ స్థానం

### బాలుర జట్టు తృతీయ స్థానం




నిజామాబాద్ జిల్లా అదిలాబాద్ జిల్లాలో 5%ష్ట్ర% తెలంగాణ సీనియర్ బేస్ బాల్ మహిళల మరియు పురుషుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బెస్ బాల్ జనరల్ సెక్రెటరీ శ్వేతా ట్రెజరర్ డాక్టర్ కృష్ణ అదిలాబాద్ బేస్ బాల్ అసోసియేషన్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కాలా శ్రీనివాస్ నిజామాబాద్ హైదరాబాద్ జట్లలు ఫైనల్ మ్యాచ్ ను వర్షం కారణంగా రెండు జట్లను జాయింట్ విన్నర్లుగా ప్రకటించిన తెలంగాణ బేస్ బాల్ అసోసియేషన్ సభ్యులు ఈ జట్లకు . మరియు తెలంగాణ బేస్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్వేతా , ట్రెజరర్ డాక్టర్ . కృష్ణ మరియు జిల్లా మహిళలకు ప్రథమ స్థానం పురుషుల విభాగంలో తృతీయ స్థానం సాధించిన నిజామాబాద్ జట్టుకు బహుమతులను అందజేయడం జరిగింది మరియు ఈ టోర్నమెంట్లో బెస్ట్ క్యాచర్ అవార్డ్ అందుకున్న లిఖిత టీఎస్ డబుల్ ఆర్ ఐ ఎఫ్ సుద్ధపల్లి స్కూల్ క్రీడాకారిణిని కూడా అభినందించిన స్టేట్ జనరల్ బేస్ బల్ సెక్రటరీ శ్వేత ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా మహిళలను మరియు పురుషులను అభినందించిన జిల్లా బెజ్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ మధుసూదన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్ రెడ్డి మల్లేష్ గౌడ్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి గంగామోహన్ టిఎస్ డబుల్ ఆర్ ఐ ఎఫ్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీ రాజారెడ్డి జాయింట్ సెక్రెటరీ సుజాత నవీన్ జోష్ణ నర్మద మరియు అకాడమీ కోచ్ నరేష్ మౌనిక అనికేత్ క్రీడాకారులను అభినందించార

## సుభాష్ చంద్రబోస్ వర్ధంతి

సిరికొండ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) సిరికొండ కిడ్స్ పార్క్ స్కూల్లో సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ...భారత స్వతంత్ర సమర వీరులలో అగ్రగన్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని నాయకుడు, తన జీవితాన్ని స్వాతంత్రం రావడానికి దేశానికి అంకితం చేసిన మహా నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. అతని జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ సయ్యద్ ఆసిఫ్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

8





# అలీసాగర్ గేట్ల ఎత్తివేత

ఎడపల్లి ఆగస్ట్ 18 (ప్రజాజ్యోతి) గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలతో పాటు ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నాయి .ఎడపల్లి మండలం తానాకలాన్ శివారులోగల ఆలీసాగర్ రిజర్వాయర్ లోకి నిజాంసాగర్ రిజర్వాయర్ ద్వారా వరద నీరు రావడంతో ఆలీసాగర్ రిజర్వాయర్ రెండు గేట్లను ఎత్తివేసి దిగువ ప్రాంతానికి విడుదల చేసినట్లు నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది తెలిపారు. ఆలీసాగర్ రిజర్వాయర్ ఆయకట్టు కింద రైతుల పంట పొలాలు ఉన్నందున రైతులు వర్షాలు తగ్గుముఖం పట్టేంతవరకు తమ పంట పొలాలకు రాకూడదని ముందస్తు జాగ్రత్తగా ఉండాలని రైతులను నీటిపారుదల శాఖ అధికారులు సిబ్బంది కోరారు. ఏకకాలంలో వర్షం కురవడంతో పురాతన నివాసపు ఇండ్లలో ఉండే ప్రజలు కొంతమేరకు ఇబ్బందులు పడుతున్నారు. ఎడపల్లి తహసిల్దార్ దత్తాద్రి, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో గల గ్రామపంచాయతీ కార్యదర్శులకు, సంబంధిత శాఖల అధికారులకు ఎప్పటికప్పుడు వాకాబ్ చేస్తున్నారు. చెరువులు నిండుకొని ఉండడం పట్ల చెరువు కింద లోతట్టు గ్రామాలు ఉన్నందున ప్రజలను అప్రమత్తం చేసేందుకు గ్రామపంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసినట్లయితే పురాతన నివాసపు ఇండ్లలో ఉండే ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లోని ఖాళీగదులలో సౌకర్యాలు కల్పించే అవకాశాలుంటాయన్నారు.ఏది ఏమైనాపటికి గ్రామీణ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

**వర్షపాతం నమోదు..**

మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఎడపల్లి మండలంలో సోమవారం ఉదయం నాటికి 84.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఎడపల్లి మండల తహసిల్దార్ దత్తాద్రి, కార్యాలయ ఏఎస్ఓ ఇందు తెలిపారు.



## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

రెంజల్, ఆగష్టు 18(ప్రజాజ్యోతి ): రెంజల్ మండలంలోని బాగే పల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెంజల్ మండల గౌడ సంఘం అధ్యక్షులు సాయిబాబా గౌడ్ మాట్లాడుతూమొగులుల అరాచకాలను, దోపిడీలను చూసి చెలించిపోయి మొగల్ సామ్రాజ్యాన్ని నేలమట్టం చేసి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడి తెలంగాణ శివాజీగా పేరుగాంచిన గొప్ప పాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ప్రతి ఒక్క నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగుజాడల్లో నడిచి ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సురేందర్ గౌడ్, గౌడ కులస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిండిన సింగన్ కుంట చెరువు

సిరికొండ ఆగస్టు 18 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రానికి ఏడు చెరువులు ఉన్నాయి అందులో ఒకటి సింగన్ కుంట నీటితో నిండి అలుగు పారుతుంది. బొడ్డు మామిడి చెరువు,ఎల్లమ్మ చెరువు, మల్లంకుంట, బసం చెరువు, పటేల్ చెరువు, కర్మోడ్ చెరువు, ఆరు చెరువులు నిండ లేదు, రైతులంతా నిరాశలో ఉన్నారు.

## మోర్తాడ్‌లో టీఎల్ఎం మేళా



మోర్తాడ్ ఆగస్టు 18( ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎఫ్ఎల్ఎన్ టి ఎల్ ఎం మేళా ను నిర్వహించడం జరిగినదని మండల విద్యాశాఖ అధికారి డి సమ్మిరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ మేళా లో ప్రతి పాఠశాల నుండి ఒక్కో సబ్జెక్టుకు ఒకటి చొప్పున మొత్తం నాలుగు సబ్జెక్టుల కు కలిపి నాలుగు ప్రాజెక్ట్ లను తీసుకురావడం జరిగినదని తెలిపారు. ఇందులో ప్రతి సబ్జెక్టు నుండి రెండు చొప్పున బెస్ట్ గా ఉన్న టిఎల్ఎం లను సెలెక్ట్ చేసి జిల్లాకు పంపడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు డీకే జగదీశ్వర్ ఏ ప్రభాకర్ పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## ఎస్ సి ఎస్ టి కేసులో జైలు శిక్ష

మోర్తాడ్ ఆగస్టు 18( ప్రజా జ్యోతి ) మోర్తాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన్నపేట గ్రామంలో పత్రి పోషన్న ఇల్లు ధ్వంసం విషయంలో ఆరుగురికి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద జైలు శిక్ష విధించారని మోర్తాడ్ ఎస్ఐ బి రాము తెలిపారు. 2015 వ సంవత్సరములో గ్రామానికి చెందిన పత్రి పోషన్న ఇల్లును జేసీబీ తో ధ్వంసం చేసి కులం పేరుతో దూషించి చంపుతామని బాజిరెడ్డి రమాకాంత్, ఆరిగెల జనార్ధన్, కొమనపల్లి మల్లేష్, పాలెం గంగాధర్ కుంటాం రాధ, కాకి విజయ లు బెదిరించారని ఆయన తెలిపారు. కేసును పరిశీలించిన సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్ జడ్జ టి.శ్రీనివాసు నిందుతులైన మొదటి ముగ్గురికి ఐదు సంవత్సరాల జైల్ శిక్ష మరియు ఒక్కరికీ ఐదు వేల రూపాయల జరిమానా మిగిలిన ఇద్దరికీ ఐదు సంవత్సరాల జైల్ శిక్ష మరియు ఒక్కరికీ మూడు వేల రూపాయల జరిమానా విధించారని ఆయన తెలిపారు

## భీంగల్ చెక్ డ్యామ్ పరిశీలన

బాల్కొండ ఆగస్టు 18 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండలం లో మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి భీంగల్ చెక్ డ్యామ్ లోకి చేరిన నీళ్లు సోమవారం స్థానిక తహసిల్దార్ మొహమ్మద్ షబ్బీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత మూడోది నుంచి కుడుస్తున్న వర్షంతో వాగులు వంకలు విండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అలాగే ప్రజలు మరో రెండు రోజుల వర్షం కురిసే అవకాశం ఉంది కావున చెరువులు వాగులు, వెళ్లకూడదని ప్రజలకు సూచించారు. ఆయన వెంట ఆర్ఐ సాయ గౌడ్, సిబ్బంది ఉన్నారు.





## కవితల పోటీలో విద్యార్థిని ప్రతిభ

బాల్కొండ ఆర్ సి ఆగస్టు 18 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో బాచన్ పల్లి ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థిని బి రశ్మిత వురిమల్ల ఫౌండేషన్ , ఖమ్మం వారి జాతీయస్థాయి ,కవితా బహుమతి గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయులు బాలగంగాధర్ తెలిపారు. గత ఏప్రిల్ మాసంలో వురిమల్ల ఫౌండేషన్, ఖమ్మం వారు జాతీయస్థాయిలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కవితల పోటీని నిర్వహించారు. ఈ పోటీలో దాదాపు రెండు తెలుగు రాష్ట్రాలలో నుండే కాకుండా ఇతర రాష్ట్రాలలోని తెలుగు విద్యార్థులు సైతం పాల్గొన్నారు. ఈ పోటీల ఫలితాలను ఆదివారం నాడు ఫౌండేషన్ అధ్యక్షులు వురిమల్ల సునంద మరియు సభ్యులు ప్రకటించారు.ఈ సందర్భంగా విద్యార్థిని బి. రశ్మిత ను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ అంతర్జాతీయ బహుమతులు సాధించాలని బహుమతులు సాధించిన ఈ విద్యార్థినికి ఆగస్టు 24న ఖమ్మం లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ బహుమతుల కింద నగదును ,సర్టిఫికెట్ను, అలాగే మెమెంటోను ఫౌండేషన్ వారు అందించి సత్కరించ నున్నారు. ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోదశ్రీ విమల వసంత మేడం గంగాధర్ పాల్గొన్నారు.

## కందకుర్తి పుష్కర ఘాట్ల పరిశీలన

రెంజల్, ఆగష్టు 18(ప్రజాజ్యోతి ): కందకుర్తి గోదావరి నది వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వద్దకు రాకూడదని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పేర్కొన్నారు. మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదలు వస్తున్న సందర్భంగా సోమవారం రెంజల్ మండలం కందకుర్తి గ్రామ సమీపంలో గల గోదావరి నది బ్రిడ్జిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కందకుర్తిలో ఎగువన నిజం సాగర్ కెనాల్ నుండి భారీగా వస్తున్న వరద ప్రవాహం వలన గోదావరి నది దాదాపుగా బ్రిడ్జి వరకు వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రెండు మూడు రోజులలో భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సమాచారం మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వరద ప్రవాహం ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వద్దకు రాకూడదని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రెంజల్ పోలీస్ స్టేషన్ కు లేదా డయల్ 100కు కాల్ చేసి సంప్రదించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎసిపి శ్రీనివాస్, బోధన్ రూరల్ సిఐ విజయ్ బాబు,రేంజల్ ఎస్సై కే చంద్రమోహన్, మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్, ఏఈఓ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో చేరిన వరద

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 18. గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మధ్యనిషేద, అబ్కారి కార్యాలయంలో భారీ వర్షాపు నీరు చేరి కార్యాలయంలోనికి నీరు చేరడంతో సిబ్బంది విధులు నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతంలో తక్కువ ఎత్తులో కార్యాలయం నిర్మించడమే దీనికి కారణమని స్థానికులు తెలుపుతున్నారు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనబడుతుంది పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

మొదటిపేజీతరువాయి

## 1200 ఎకరాల్లో పంట మునక



మంజీరా నదిలో వరద ఉధృతితో సింగూరు ప్రాజెక్టు వరద గేట్ల నీటిని విడుదల చేయడంతో పోచారం ప్రాజెక్టు అలుగుపై నుంచి నీరు పొంగి పొర్లడంతో సింగూర్ బ్యాక్ వాటర్ తో మండలంలోని మంజీరా నది తీరంలోని గోలి లింగాల, ఖీనూర్, వాడి, నాగిరెడ్డిపేట్, బంజారా, వెంకంపల్లి, లింగంపల్లి, తాండూర్, మాటూర్, ఆత్మకూర్, జలాల్పూర్, గ్రామాల్లో గల సుమారు 1200 ఎకరాల్లో వరి పంట పొలాలు నీట మునిగాయి.వరి పంటలు వరద నీటిలో రెండు రోజుల నుంచి ఉండడంతో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వేలాది రూపాయలను పెట్టుబడి పెట్టి వరి పంట సాగు చేయగా వరదతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేయగా ఈ విషయాన్ని మండల నాయకులు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారులతో,జుక్కల్,బాన్సువాడ ఎమ్మెల్యేలతో చర్చించి నిజాంసాగర్ జలాశయం నుంచి 13 గేట్లను ఎత్తి దిగువకు ఒక లక్ష పదివేల క్యూసెక్కుల నీటిని వదిలినట్లు స్థానిక నాయకులు తెలిపారు.నీట మునిగిన పంట పొలాలను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు,తహశీల్దార్ శ్రీనివాసరావు,వ్యవసాయ అధికారి సాయికిరణ్ పరిశీలించారు.కాగా ముంపునకు గురైన పంటను ప్రభుత్వం సర్వే చేయించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.